జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 3 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 120 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకం

12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2, 2026న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం.రమేష్, ఐపీఎస్, ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పరేడ్ కమాండర్ నుండి పోలీసు గౌరవ వందనాన్ని సీపీ స్వీకరించారు. తదనంతరం పోలీసు అధికారులు,సిబ్బంది సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ. మంత్రి శ్రీధర్ బాబు




## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమం రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యం

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## తెలంగాణ అభివృద్ధి చెందాలంటే మళ్లీ కేసీఆర్ రావాలి

## ఉద్యమకారులకు గౌరవ స్థానం కల్పిస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ మర్రి రాజశేఖర్ రెడ్డి

# అల్వాల్ ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ



**అల్వాల్ జూన్ 2 ప్రజా జ్యోతి**

13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజ్‌గిరి నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అనేది వేలాది మంది ఉద్యమకారుల పోరాటాలు, అమరవీరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక రంగాల్లో విశేష పురోగతి సాధించిందని పేర్కొంటూ, రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్న నాయకత్వం అవసరమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆశయాలను సాకారం చేయగల నాయకుడు కేసీఆర్ మాత్రమేనని, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మల్కాజ్‌గిరి చౌరస్తా, మౌలాలి కమాన్, వినాయక్‌నగర్ చౌరస్తా, నేరేడ్‌మెట్ చౌరస్తా, అల్వాల్ తెలంగాణ తల్లి విగ్రహం, మచ్చ బొల్లారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బొల్లారం రుక్మిణి ఎన్‌క్లేవ్, తుర్కపల్లి తెలంగాణ తల్లి విగ్రహం తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, రైతులు అందరి కృషి వల్లే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

బొల్లారం రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకలైన బతుకమ్మలు, బోనాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో విశేష సేవలందించిన పలువురు ఉద్యమకారులను ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ సజీవంగా ఉండాలని, భావితరాలకు ఉద్యమ చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత అందరిదని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని కాపాడుతూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా మధురానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జై శ్రీరామ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఖలీల్, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, అమీనుద్దీన్, కారం చాంద్, భాగ్యానంద్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, హేమంత్ పటేల్, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, సురేష్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, సయ్యద్ మొహసిన్, శరణగిరి సురేష్, భాస్కర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, మహేష్, అరుణ్, పవన్, జనార్ధన్, శివసాయి యాదవ్, జావేద్, అతిక్ పాషా, రెహ్మత్ ఖాన్, ఆరిఫ్, శోభా, సులోచన, శారద, ఉషశ్రీ, నవనీత, నాగజ్యోతి, వర్షతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరి నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవ భావాలతో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలని సంకల్పిస్తూ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

# తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకం





**సైబరాబాద్ సీపీ డా ఎం రమేష్**
**అభివృద్ధి, భద్రతలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శం**
**ప్రజల భద్రతే అభివృద్ధికి పునాది**

**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి):**

12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2, 2026న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం.రమేష్, ఐపీఎస్, ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పరేడ్ కమాండర్ నుండి పోలీసు గౌరవ వందనాన్ని సీపీ స్వీకరించారు. తదనంతరం పోలీసు అధికారులు,సిబ్బంది సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించడంతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో త్యాగాలు,పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ నేడు దేశవ్యాప్తంగా నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వేదికగా నిలిచిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఆర్థికాభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీపీ తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ పోలీసులు అనేక జాతీయ స్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలవడం రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిభకు నిదర్శనమన్నారు. ప్రజలకు భద్రత కల్పించడంలో, పెట్టుబడులను ఆకర్షించడంలో, అభివృద్ధికి అనుకూల వాతావరణం సృష్టించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సైబరాబాద్ ఒకటి అని డా.ఎం.రమేష్ తెలిపారు. ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, తయారీ పరిశ్రమలు, విమానాశ్రయం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మెట్రో రైలు, ఫ్లైఓవర్లు వంటి ప్రాజెక్టులు తెలంగాణను జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి, దేశాల నుంచి తెలంగాణకు వస్తున్న ప్రజలకు భద్రత, రక్షణను కల్పించడం పోలీసుల బాధ్యత అని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని సూచించారు.హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్, తలసరి ఆదాయం వంటి కీలక సూచీలలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతి ప్రతి తెలంగాణ వాసి గర్వించదగ్గ విషయమని సీపీ అభివర్ణించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అలాగే బలిమెల ఘటనలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి స్థలాలను కేటాయించడం పోలీసు కుటుంబాల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

అనంతరం విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి మహోన్నత సేవా పతకాలు, ఉత్తమ సేవా పతకాలు,సేవా పతకాలను సీపీ చేతుల మీదుగా ప్రదానం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 2026 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. మహోన్నత సేవా పతకానికి అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. రవికుమార్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. అశోక్ ఎంపిక కాగా, ఉత్తమ సేవా పతకాలకు ఎస్‌ఐలు కె. శ్రీనివాస్, ఎస్. రాంబాబు, మహ్మద్ హాజీ మియా, ఏఆర్‌ఎస్‌ఐ కృష్ణ నరేడ్ల, ఏఎస్‌ఐ వి. వెంకట సూర్యనారాయణ రాజు ఎంపికయ్యారు. అదేవిధంగా సేవా పతకాలకు సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన మరో 37 మంది అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వారిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అభినందిస్తూ,వారి సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో హైదరాబాద్ జిల్లా మహిళా మండలుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి షహీన్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమం అనాథాశ్రమానికి చెందిన మొత్తం 28 మంది సభ్యులు (చిన్నారులు, సిబ్బంది) నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సీపీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి షహీన్ అఫ్రోజ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు సామాజిక పురోగతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి, రాష్ట్ర ప్రగతి పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సైబరాబాద్ పోలీసుల ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో పాల్గొనడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యు అండ్ సీఎస్డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధనకు బీజేపీ కట్టుబడి ఉంది

**సామ రంగారెడ్డి**
**డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్**

**ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హస్తినాపురం డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీ రోడ్డు డీఆర్‌డీఎల్ చౌరస్తా, ఆర్ఎస్ఎస్ జంక్షన్‌ల వద్ద జరిగిన కార్యక్రమాలకు బీజేపీ ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్, మేడ్చల్ రూరల్ జిల్లా ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుని, వారి ఆశయాల సాధనకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ లక్ష్యాలైన నీళ్లు, నిధులు, నియామకాలు మరియు స్వాభిమాన పరిపాలన పూర్తిస్థాయిలో నెరవేరలేదని పేర్కొన్నారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలన మరియు సంక్షేమమే బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు,రాజేంద్రప్రసాద్ బొగ్గుల మాధవరెడ్డి నరేష్ యాదవ్ గజ్జల రాజు గౌడ్, బొమ్మిడి కిరణ్ రెడ్డి డివిజన్ నాయకులు చంద్రకాంత్ నీలా నాయక్ మోర్చా అధ్యక్షులు పెద్దిరెడ్డి శిరీష సోమిరెడ్డి చిలుక గణేష్ శక్తి కేంద్ర ఇన్చార్జులు మునీల్ నాయక్ రాజ వర్ధన్ రెడ్డి నేపాల్ రెడ్డి వివిధ మోర్చాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

**ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా సీఎం రేవంత్ రెడ్డి**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి)**




తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు జాతీయ జెండా ఎగరవేసి,ప్రతి ఒక్కరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజల దీర్ఘకాల పోరాటాలు, త్యాగాలు, ఆకాంక్షల ఫలితంగా ఆయుభవించిన అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, రైతు రుణమాఫీ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు పండించిన ధాన్యానికి 500 బోనస్ అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షపాతి ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కొరకు పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎవరు మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ దాస్ గౌడ్, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్, ఇంద్రపాల్ రెడ్డి, ధనుంజయ్, మహేష్, దయానంద్, సోమ శ్రీనివాస్ గుప్తా, జయప్రకాష్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, జూన్2(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని అన్నారు. రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల త్యాగాలు,అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో తొలి దశ, మలిదశ ఉద్యమకారులు, అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఉద్యమాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ తాలూకా జేఏసీ చైర్మన్ ఎం. జనార్ధన్, టి.జి. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్‌రాజ్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ పంది వెంకట్రామిరెడ్డి, ఆర్టీసీ అర్జున్ కుమార్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, బాదేపల్లి సిద్ధార్థ, కౌన్సిలర్ రాజు నాయక్, క్యూసెట్ శ్రీనివాస్, రోమియో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర ఎంతో కీలకం

**కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్**
**కొత్వాల్ గూడ డివిజన్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన డివిజన్ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర ఎంతో కీలకం అని కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ 119వ డివిజన్ అధ్యక్షుడు కొనమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు శంషాబాద్ బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎన్నో ఉద్యమాలు, ప్రాణ త్యాగాలు చేసి చివరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని సాధించాలన్నారు. రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారుల సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. తెలంగాణ వచ్చుడు కేసీఆర్ సచ్చుడు అనే నినాదంతో ఉద్యమం చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చివరకు రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా నిలిచారన్నారు. గత పదివేల పాటు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసే, ప్రతి పేదవాడికి దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నగండు రాజేందర్, బుచ్చిరెడ్డి, జయసింహ, దీప మల్లేష్, పరమేశ్వరి, హనుమంతు, పరంధాములు, వెంకటరెడ్డి, రాచమల్ల రమేష్, రాథోడ్, గుంటి చరణ్, మురళి గౌడ్, సత్య యాదవ్, సాగర్, కార్తీక్, పెట్రోల్ సాయి, దర్శన్, విజయ్ గౌడ్,జంగయ్య, రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్టు లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 02(ప్రజాజ్యోతి)**




అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. మన నీళ్లు, నిధులు, ఉద్యోగ నియామకాల కోసం దశాబ్దాల కాలంగా పోరాటాలు కొనసాగించి నేడు మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకులను, కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతటి సుష్మ అశోక్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి తుల్జా ప్రసాద్, గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 02(ప్రజాజ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణ లో మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:**



కొత్తపేట డివిజన్ న్యూ నాగోల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వైజయంతి పుష్పమాల విజయ లావణ్య స్వర్ణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**శంషాబాద్ జోనల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**పాల్గొని జాతీయ జెండా ఎగరవేసిన శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి)**





రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లోని జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జోనల్ కమిషనర్ చంద్రకళ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క అర్హులైన పేదవారికి అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పొందెందుకు అర్హులైన ప్రతి ఒక్కరు జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండాను ఆవిష్కరించిన కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్**

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ డివిజన్ లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు సందర్భంగా అరటికాయల భాస్కర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పార్టీ ఇచ్చిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమం అలాగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలోనే ప్రారంభిస్తామని ఇందులో అందరు భాగ్యస్వామ్యం కావాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు. ఉద్యమకారులు. మాజీ అధ్యక్షులు, మాజీ మహిళా అధ్యక్షురాలు ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు







**రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రావులకోళ్ల నాగరాజ్,రాముడు యాదవ్**
**బండ్లగూడ జాగీర్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి)**

కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రావులకోళ్ల నాగరాజ్,రాముడు యాదవ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగిర్, హైదర్‌షాకోట్ డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండ్లగూడ జాగిర్ మెయిన్ రోడ్డు చౌరస్తాలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం సాధించిన అభివృద్ధిని నాయకులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల ఆకాంక్షలు ఫలించిన చారిత్రాత్మక ఘట్టమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువలేమని, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.పదవి త్యాగంతో మొదలై ప్రాణత్యాగానికైనా సిద్ధపడిన తెలంగాణ అమరవీరులకు, తెలంగాణ రాష్ట్ర సాధనకు రథసారథిగా నిలిచిన కేసీఆర్‌కు పాదాభివందనాలు అర్పిస్తున్నానని భావోద్వేగంతో అన్నారు. పదవులకు రాజీనామా చేయకపోయినా, ఉద్యమాన్ని ఒంటరిగా ముందుండి నడిపించకపోయినా, ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడకపోయినా తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేదా అని ప్రశ్నించారు.తెలంగాణ తల్లి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు భరోసా కల్పించిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి,నాయకులు ప్రేమ్ గౌడ్, వెంకటేష్, గంగాని రవికుమార్, శాంతి కుమార్, పాండు, శాంతి నాయక్, సుధాకర్ గౌడ్, నవీన్ కుమార్ ముదిరాజ్, పెంటయ్య యాదవ్, మహమ్మద్ ఇస్మాయిల్, శ్యాముల్, ఇంతియాజ్, చంద్రశేఖర్, ఉదయ్ గౌడ్, చంద్రశేఖర్, మహేందర్, సందీప్, ప్రసాద్, పక్రుద్దీన్, పి మహేష్, మల్లీశ్వరి, రాజేష్, రాజ్ కుమార్, నాగరాజు, అస్మిన్ కుమార్, సంతోష్ గౌడ్, యాదగిరి, ఏ వెంకటేష్, సయ్యద్ అప్రోచ్, మాలిక్, సుబ్బారావు, దామోదర్, పరశురాం, యాదగిరి, పెంటయ్య, టిల్లు, మాధవి, జ్యోతి, లక్ష్మి, శ్రీనివాస్, శ్రీకాంత్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు సోనియా గాంధీ చొరవే కారణం

**. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి : జంపన ప్రతాప్**

**బోయినపల్లి, జూన్ 2.(ప్రజా జ్యోతి):**





ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కీలక పాత్ర పోషించారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూ బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, అలాగే బోర్డు ఆరో వార్డు సీతారాంపురం కాలనీలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.ఉద్యమకారుల విజ్ఞప్తితో తొలి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రభుగుప్తా, సానం శశి, వీరారెడ్డి, సుకుమార్ తదితర ఉద్యమకారుల విజ్ఞప్తి మేరకు బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్ వద్ద తొలి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉద్యమకారులను విస్మరించొద్దు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన పలువురు ఉద్యమకారులు గుర్తింపు, ప్రోత్సాహానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పందించి ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు.ఉద్యమకారుల జాబితా అందజేస్తాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేశవరావును కలిసి కంటోన్మెంట్ ప్రాంత ఉద్యమకారుల జాబితాను అందజేయనున్నట్లు జంపన ప్రతాప్ వెల్లడించారు.కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు కే. పాండు యాదవ్, సాయిబాబా యాదవ్, దశరత్ యాదవ్, విజయరాజు, ప్రకాష్, నాగభూషణం, నారాయణ, గోవర్ధన్, షకీబ్ హుస్సేన్, ప్రభుగుప్తా, చోటు, వరప్రసాద్, జంపన రవి, ముకేశ్ యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రం తెలంగాణా సాధించిన ప్రగతి ఫలాలని భవిష్యత్ తరాలకు అందించాలి

**పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి)**





స్వరాష్ట్రం తెలంగాణా సాధించిన ప్రగతి ఫలాలని భవిష్యత్ తరాలకు అందించాలని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. తెలంగాణా 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో మంగళవారం ఘనంగా జరిగాయి. మొదట అల్దాస్ జానయ్య ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. తర్వాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సుమారు యాభై ఏళ్ళు గా అనేక మంది నాయకత్వం లో వివిధ రూపాలు గా సాగిన ఉద్యమం కారణం గా 13 ఏళ్ల క్రితం తెలంగాణా ఏర్పాటు సాకారం అయిందని జానయ్య అన్నారు.తెలంగాణా ప్రజలు అందరూ స్వేచ్ఛ వాయువులు పీలుస్తూ వ్యవసాయం సహా అన్ని రంగాలలో ప్రగతి ఫలాలు అనుభవిస్తున్నారని జానయ్య వివరించారు. ఈ అభివృద్ధి ఫలాలని భవిష్యత్ తరాల కి అందించాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని జానయ్య అన్నారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎమ్మెల్యే గాంధీ,సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్**

**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొని,సహచర మాజీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు, యువ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికి కూడా ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అవతరణ పరేడ్‌లో మెరిసిన చేవెళ్ల ఫైర్‌ఫైటర్ గోపాల్

**గోపాల్ ను అభినందించిన ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి**

**చేవెళ్ల జూన్ 02 (ప్రజా జ్యోతి):**





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక రాష్ట్ర స్థాయి సాయుధ దళాల పరేడ్‌లో చేవెళ్ల అగ్నిమాపక కేంద్రానికి చెందిన ఫైర్‌ఫైటర్ ఉప్పరి గోపాల్ పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఈ వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కడం ఆయన సేవా నిబద్ధతకు దక్కిన అరుదైన గౌరవంగా నిలిచింది. రాష్ట్రం నలుమూలల నుంచి ఎంపికైన సిబ్బందితో కలిసి గోపాల్ పరేడ్‌లో అడుగులు వేయడం చేవెళ్ల అగ్నిమాపక కేంద్రానికి గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ (ఎస్ఎఫ్‌వో) రవీందర్‌రెడ్డి గోపాల్‌ను అభినందిస్తూ, విధి నిర్వహణలో ఆయన చూపుతున్న క్రమశిక్షణ, అంకితభావానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి వేదికపై చేవెళ్ల అగ్నిమాపక కేంద్రం తరపున ప్రాతినిధ్యం వహించడం విశేషమని, ఇది కేంద్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని అన్నారు. కేంద్రంలోని సహచర సిబ్బంది కూడా గోపాల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో గోపాల్ ప్రదర్శించిన ప్రతిభ, క్రమశిక్షణ అందరి ప్రశంసలు అందుకుంది.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మలిదశ ఉద్యమకారుడు నెర్ధం భాస్కర్ గౌడ్

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**





ఉప్పల్ మండే మార్కెట్లో చిలుక నగర్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మాజి రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అమరులను స్మరించుకుంటూ జండా ఆవిష్కరణ చేసి జై తెలంగాణ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నెర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 250 గజాల ఇల్లు స్థలము,గుర్తింపు కార్డు, అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగం, పెన్షన్, ప్రభుత్వం ఉద్యమకారులకు ఇవ్వాలని నిజమైన నివాళు లు అర్పించిన వారము అవుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు గజ్జెల సత్యరాజ్ గౌడ్, ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులు మోహన్ రెడ్డి, నిమ్మనగోటి నాగరాజు, బాబు, రాములు, యాదగిరి, అనంతరెడ్డి, మనోజ్, వెంకటేష్,మల్లయ్య,అధ్యక్షులు యాదయ్య, లక్ష్మణ్, రవి, రామిరెడ్డి,నవీన్ చారి,నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జాతీయ పతాక ఆవిష్కరణ

**ఎల్బీనగర్ ,(ప్రజా జ్యోతి) ప్రతినిధి:**



, కర్మన్‌ఘాట్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్మన్‌ఘాట్ డివిజన్ పరిధిలోని వైఎస్సార్ చౌరస్తా వద్ద మాజీ వార్డ్ మెంబర్ కోయిలకొండ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రీనాథ్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల వెంకటరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గోపాల్ ముదిరాజ్, ఎరుకల విశ్వనాథ్, జంగయ్య గౌడ్, పోల బాలకృష్ణ, సక్కెరి పరమేశ్వర్ సాగర్, సురేష్, మీదింటి మహేష్, మూల విజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గంగారం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పామేనలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామేన 8వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ వడ్ల సత్యనారాయణ చారి, మాజీ ఉపసర్పంచ్ తుమ్మలపల్లి ఆత్మలింగం సంయుక్తంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది విద్యార్థులు చేసిన త్యాగాలు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ పోరాట ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం బలమైన పునాదులు వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజ్‌కుమార్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, కావలి రాములు, తుమ్మలపల్లి శ్రీశైలం, సాలే ప్రభాకర్‌తో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిగా నెరవేరలేదు

**. బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ సమగ్ర అభివృద్ధి : ఏనుగుల తిరుపతి**

**బోయిన్ పల్లి, జూన్ 2.(ప్రజా జ్యోతి):**





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓల్డ్ బోయిన్‌పల్లి 262వ డివిజన్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన విద్యార్థి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.నీళ్లు, నిధులు, నియామకాల కోసం దశాబ్దాల పాటు సాగిన పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.మలి దశ తెలంగాణ ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణ సమాజం మొత్తం రోడ్లపైకి వచ్చి వంటా–వార్పు, పెన్‌డౌన్ వంటి కార్యక్రమాలతో పాలనను స్తంభింపజేసి ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిందని పేర్కొన్నారు.అప్పటి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు తెలిపిన దివంగత బీజేపీ సీనియర్ నాయకురాలు, తెలంగాణ చిన్నమ్మగా పేరుగాంచిన సుష్మా స్వరాజ్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఒక్క ఓటు – రెండు రాష్ట్రాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజలకు అండగా నిలిచిన ఘనత బీజేపీకే దక్కుతుందని అన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పన్నెండు సంవత్సరాలుగా పాలకుల అవినీతి, అహంకారపూరిత వైఖరి, నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఆశించిన తెలంగాణ నిర్మాణం జరగలేదని విమర్శించారు. సమ సమాజ తెలంగాణ, యువతకు ఉపాధి, రైతులకు భరోసా, పేదలకు సంక్షేమం వంటి ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిగా నెరవేరలేదని పేర్కొన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు అవకాశం కల్పిస్తే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మనోజ్, శేఖర్, కార్తీక్, కార్తీక్ కుమార్, రమేష్, హర్జిత్ సింగ్, గిరీష్, వెంకటేశ్వర్లు, వెంకటేష్, శ్రీకాంత్, మహేందర్, తేజ, వేణు, అంజన్న, కళ్యాణ్, వేణుగోపాల్, నర్సింగ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ ల పై ఉక్కుపాదం మోపిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ







**శేరిలింగంపల్లి,జూన్ 02 (ప్రజాజ్యోతి):**
అర్ధరాత్రి స్వయంగా వెళ్లి బెల్ట్ షాప్ నిర్వాహకుల ను పట్టుకొని ఎక్సైజ్ పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి దగ్గర ఉండి పట్టించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ.మహిళ సోదరీమణుల విజ్ఞప్తి మేరకు అర్ధరాత్రి స్వయంగా వెళ్లి పట్టుకున్న పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.బెల్ట్ షాప్ ల తో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడే వారు ఎంతటి వారు అయిన వదిలి పెట్టె ప్రసక్తే లేదు, చట్టపరమైన ,కఠిన చర్యలు తీసుకుంటాం.
సమస్య పై స్పందించి, చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పిఎసి చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన మహిళ సోదరిమనులు, కాలనీ వాసులు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లు ఓపెన్ చేసి నకిలీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు .కాలనీ లలో ప్రశాంత వాతావరణం చెడగొడుతున్నారు అని స్థానిక మహిళ సోదరిమణులు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి విన్నవించుకోగా వెంటనే స్పందించిన పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ స్వయంగా అర్ధరాత్రి వెళ్లి బెల్ట్ షాప్ ల నిర్వాహకులను పట్టుకొని పోలీసులకు అప్పగించడం జరిగినది.
ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ప్రశాంతమైన కాలనీ లలో బెల్ట్ షాప్ లు పెట్టి నకిలీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణల తో చెలగాటం ఆడేవారు ఎంతటి వారు ఆయిన వదిలి పెట్టె ప్రసక్తే లేదు అని, న్యాయపరమైన కఠిన చర్యలు తీసుకంటామని , ఇంత జరుగుతున్నా నిర్లక్ష్యం వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారుల పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారుల తీరు ను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.గతంలో కల్తీ మద్యం తాగి సుమారు18 మంది వరకు చనిపోయిన సంగతి విదితమే కానీ ఇప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, నిర్లక్ష్యం ప్రదర్శించడం సమంజసం కాదు అని హితవు పలికారు.ప్రజల ఆరోగ్యం మరియు వారి భద్రత, ప్రశాంత జీవితమే నాకు ముఖ్యం అని,విచ్చల విడిగా బెల్ట్ షాప్ లు తెరిచి పేద కుటుంబాలు చిన్న భిన్నం కావడం ,ఆర్థికంగా నష్టపోవడం,ఆరోగ్యంపరంగా నష్టపోవడం ప్రజల ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది అని చాలా బాధాకరమని పిఎసి చైర్మన్ గాంధీ విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ డిఐ రమేష్ నాయుడు ఎస్ ఐ కృష్ణయ్య, ఎక్సైజ్ సిబ్బంది మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌పై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**.మారేడుపల్లి పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు భానుక నర్మదా మల్లికార్జున్ ఫిర్యాదు**

**బోయిన్ పల్లి, జూన్ 2.(ప్రజా జ్యోతి):**





పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌పై అసత్య ప్రచారం చేస్తూ, నిరాధార ఆరోపణలతో గోడ పత్రికలు (వాల్ పోస్టర్లు), బ్యానర్లు రహస్యంగా ఏర్పాటు చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కంటోన్మెంట్ బీజేపీ నాయకులు మంగళవారం మారేడుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో మచ్చలేని నాయకుడిగా సేవలందిస్తున్న ఈటల రాజేందర్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను కొందరు రాజకీయ ప్రత్యర్థులు జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.నిరాధార ఆరోపణలు, తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఈటల రాజేందర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సమంజసం కాదన్నారు.ఈ వ్యవహారంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, వాల్ పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేసిన వ్యక్తులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీజేపీ సీనియర్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం కట్టిన కేతిరెడ్డిపల్లి టెన్త్ టాపర్ స్రవంతికి రూ.10 వేల నగదు బహుమతి

**ఉప సర్పంచ్ పోరం అధ్యక్షురాలు శ్రీమతి గోటూరి అనితా రెడ్డి**

**మొయినాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి 10 వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని టి. స్రవంతిని గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన శ్రీమతి గోటూరి అనితా రెడ్డి, వంశి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో విద్యా ప్రాధాన్యతను చాటిచెప్పింది. పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకే కాకుండా గ్రామానికి కూడా మంచి గుర్తింపు తీసుకువచ్చిన స్రవంతిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికతో పాటు రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా అనితా రెడ్డి, వంశి రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సాధ్యమేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే మరిన్ని విజయాలు సాధిస్తారని అన్నారు. స్రవంతి సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అనితా రెడ్డి, అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత మరియు విద్యార్థులు పాల్గొని స్రవంతికి అభినందనలు తెలియజేశారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.




## ఉప్పల్ మున్సిపల్ కార్యలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ మున్సిపల్ కార్యాలయశీ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకుసాగుతోంది అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. జూన్ 2 తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి విముక్తి పొంది స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన చారిత్రక దినమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషిని గుర్తుచేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

## కెసిఆర్ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి

**శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి**

**శంషాబాద్ డివిజన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేసిన డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి)**




మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని శంషాబాద్ జిహెచ్ఎంసి 118వ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శంషాబాద్ జిహెచ్ఎంసి 118వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్లోని వివిధ బూతులలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగరవేసి కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంటేనే కేసీఆర్ అని కేసిఆర్ అంటేనే తెలంగాణ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు గురించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. సాధించిన తెలంగాణను దేశంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్క అర్హులైన పేదవారికి అందించారన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న ఇప్పటికీ ఎక్కడ కూడా అభివృద్ధి జరగడం లేదు అన్నారు. ఎన్నికల్లో వచ్చినయో కామెడీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ గెలుపొందడం పక్క అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రావు, డివిజన్లోని వివిధ బూతులకు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామంతపూర్ డివిజన్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**



రామంతాపూర్ డివిజన్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు అద్వర్యం లో నిర్వహించారుఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి పాలకూరి శ్రీకాంత్ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్ ,చాంద్ పాషా ,శంకర్ తుట్ నరసింహ వెంపటి శ్రీను మనీష్ ,రామచంద్ర చారి మోహన్ బాబు లక్ష్మణ్ మహేందర్ సాగర్ ,ముత్యాల మధు ,చెగురి శ్రీను ,వనంపల్లి శ్రీనివాస్ సమ్మద్ గోపీచారి, నందు బాబురావు మారుతీ ,ఆపిల్ శ్రీనివాస్ మల్లికార్జున్ బాలరాజు, వెంకటరమణ రాజు, శరత్ వంశీ శ్రీరామ్ ,లడ్డు ,ప్రేమ్ ,సతీష్ ,వినోద్, షరీఫ్ మహిళా సోదరీమణులు సంధ్య ,కుర్నా లక్ష్మి రాధమ్మ లక్ష్మి ,మంజుల ,సబితా తదితరులు పాల్గొన్నారు

## రియల్ యాక్టివ్ కొబ్బరి నీరును విడుదల చేసిన డాబర్

**హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :**

దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో డాబార్ తన రియల్ యాక్టివ్ కొబ్బరి నీరును మార్కెట్లోకి విడుదల చేసినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మయాంక్ కుమార్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫుడ్స్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ మోనిషా ప్రశర్ తోకలసి ఆయన మాట్లాడుతూ అదనపు చక్కెర లేకుండా, సహజ ఎలక్ట్రోలైట్‌లతో కూడిన ఈ పానీయం వేసవిలో శరీరానికి తేమను అందిస్తూ సహజ హైడ్రేషన్ పానీయంగా పనిచేస్తుందని అన్నారు. రియల్ యాక్టివ్ కొబ్బరి నీరు అలసటను తగ్గించి, హైడ్రేషన్‌కు మద్దతు ఇస్తుందని, జీర్ణక్రియతో పాటు చర్మ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుందని అన్నారు. చక్కెరతో కూడిన కార్బోనేటెడ్ పానీయాలకు ప్రత్యామ్నాయంగా 100 శాతం కొబ్బరి నీటి గుణాలతో ఈ ఉత్పత్తిని అందిస్తున్నామని చెప్పారు.

## సోనియమ్మ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

**ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూన్ 2, ప్రజా జ్యోతి :**





ఉప్పల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగానిర్వహించారు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా పరమేశ్వర్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందంటే అది సోనియమ్మ దయ వల్లే. రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కి, తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది స్పష్టం చేశారు ,"తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజల స్వాభిమానాన్ని నిలిపింది. గోదావరి సరస్వతి పుష్కరాలు,తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ,మేధావులకు గౌరవ వేతనం, కళాకారులకు ప్రోత్సాహం, రచయితలకు, కవులకు సముచిత గౌరవం కల్పించింది. ప్రజా పాలన అంటే కాంగ్రెస్ పాలనే"అని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా ఇచ్చిందని, తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ కి ఎప్పటికీ కృతజ్ఞతతో ఉండాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలోఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలకనగర్, నాచారం ,మల్లాపూర్ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ వార్డు-7లో భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**రూ.16 లక్షలతో పలు వార్డుల్లో డ్రైనేజీ అభివృద్ధి పనులు : బానుక నర్మద**

**బోయిన్‌పల్లి, జూన్ 2 (ప్రజా జ్యోతి):**





కంటోన్మెంట్ వార్డు-7లో భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు, అభివృద్ధి పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత కొంతకాలంగా పలు వార్డుల్లో డ్రైనేజీ నీరు పొంగిపొర్లడం, పైప్‌లైన్లు దెబ్బతినడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యల శాశ్వత పరిష్కారానికి కంటోన్మెంట్ బోర్డు నిధుల నుంచి రూ.16 లక్షల వ్యయంతో వార్డు నంబర్లు 1, 5, 7, 8లలో భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు మరియు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వెల్లడించారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి నిల్వలను నివారించేందుకు గత వారం రోజులుగా పలు వార్డుల్లో సుమారు 50 ఇంకుడు గుంతలను నిర్మించి పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ, పారిశుద్ధ్య మెరుగుదల దృష్ట్యా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.అలాగే రానున్న రెండు మూడు రోజుల్లో వార్డు-2లోని రసూల్‌పురాలో రూ.30 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు, వార్డు-6లోని టెంపుల్ రాక్ ఎన్‌క్లేవ్‌లో మరో రూ.30 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని, కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి అవసరమైన పనులను నిరంతరం కొనసాగిస్తామని బానుక నర్మద స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షుడు పవన్ కుమార్, మాజీ అధ్యక్షుడు ప్రశాంత్ ప్రభు, శ్రీధర్ రెడ్డి, మల్లేశ్, మంజుల, విశ్వనాథ్, రాకేష్, ఈశ్వర్ తదితరులు, బస్తీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలే తెలంగాణకు పునాది

**అమరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి**

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల జూన్ 02 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాలు, ఉద్యమ ఫలితంగా ఏర్పడిందని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుని ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. అనంతరం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు దావల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మాజీ సర్పంచులు కేసారం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచులు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, డైరెక్టర్ మహేష్, రామ్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, చెవుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితకాల స్వప్నం సాకారం చేసిన ఇందిరమ్మ ఇళ్లు...





**ఇబ్రహీంపట్నంలో సంబురంగా గృహప్రవేశాలు....**
**కొత్తింటి వేడుకకు అతిథిగా ఎమ్మెల్యే రంగారెడ్డి...**
**కల నెరవేర్చిన మల్ రెడ్డితో లబ్ధిదారుల ఉద్విగ్నక్షణాలు.....**
**అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రంగారెడ్డి**
**అమరు త్యాగాలు మరువలేనని కొనియాడారు**

**ఇబ్రహీంపట్నం జూన్ 2 ప్రజాజ్యోతి:**

ఇందిరమ్మ ఇళ్లు.... ఇది కేవలం ఇటుకలు, సిమెంటుతో కట్టిన నిర్మాణం మాత్రమే కాదు, పేదోడికి ఆత్మాభిమానాన్ని, సమాజంలో గౌరవప్రదమైన చిరునామాను ఇస్తున్న వరప్రసాదం. ఏళ్ల తరబడి ఎదురుచూపులు, కోటి ఆశల పేదల కలల సౌధాలను ప్రజాప్రభుత్వం తెచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సాకారం చేసింది. 2024 మార్చిలో తొలివిడతలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి 3,500 గృహాలు మంజూరయ్యాయి. నాటి నుంచి లబ్ధిదారుల ఎంపిక, పారదర్శకంగా అమలు, వేగంగా పనులు సాగేలా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎప్పటికప్పుడూ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షలు జరుపుతూ వచ్చారు. అలా, నియోజకవర్గవ్యాప్తంగా దాదాపుగా నిర్మాణాలు పూర్తికాగా... తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం టౌన్లో మంగళవారం పలువురు లబ్ధిదారులు నూతన గృహప్రవేశాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. సొంతింటి కల నెరవేరిన వేళ నూతన గృహాలను అందంగా ముస్తాబు చేసి, వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరుకాగా... మంగళహారతులతో ఆయనకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతో రిబ్బన్ కట్ చేయించి, ఆయన సమక్షంలోనే గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా కొత్తింటిలోకి అడుగుపెట్టిన వారందరికి మల్ రెడ్డి రంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపి, ఇంట్లోని దంపతుల నూతన వస్త్రాలు అందజేసి, ఆశీర్వదించారు. వానొస్తే మునిగే గుడిసెలు, గాలికి కూలిపోయే గోడలను అధిగమించి, పేదలకు కట్టబెట్టిన రక్షణ కవచమే ఇందిరమ్మ ఇల్లు అని ఎమ్మెల్యే మల్ రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, వంచనతో ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధిగా కొనసాగిన వారు దశాబ్దకాలంలో ఈ తరహాలో పేదలను ఎందుకు పట్టించుకోలేదని రంగారెడ్డి ప్రశ్నించారు. పేదప్రజల సంక్షేమమే తన ధ్యేయమన్న ఆయన.... ఇందుకోసం ప్రభుత్వంతో కొట్లాడి, తనను నమ్మిన ప్రజలకు అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. తొలివిడతలో ఇళ్లు పొందని వారు ఆందోళన చెందవద్దని... అర్హులైన వారందరికీ విడుతల వారీగా ఇంటిని నిర్మించి ఇస్తామని భరోసానిచ్చారు. ముందుగా ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఉన్న అమరవీరుల స్థూపానికి ఎమ్మెల్యే రంగారెడ్డి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు నీళ్ల భాను గౌడ్, రాందాస్ నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్లు తాళ మహేష్ గౌడ్, డి రాజు, సుబ్బురు మల్లిక, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ బాషా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసి శేఖర్ గౌడ్ మామ, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, ముత్యాల రాజశేఖర్ రావు, మంకాల దాసు, సుబ్బురు పాండు, దారు రాఘవేందర్, జగన్నాథం, అయాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో ఉద్యమ ఆకాంక్షలకనుగుణంగా పాలన...





**తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...**
**ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ...**

**ఇబ్రహీంపట్నం జూన్ 2 ప్రజాజ్యోతి:**

తటటలంగాణ సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమ ఆకాంక్షలకనుగుణంగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన వేడుకల్లో జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. జాతీయ జెండావిష్కరణ అనంతరం, పోలీసుల గౌరవవందనం, లబ్ధిదారులకు చెక్కులపంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రితో కలిసి పరిశీలించారు. కలెక్టరేట్ కార్యక్రమం అనంతరం, ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మల్ రెడ్డి .... రాష్ట్రావతరణ వేడుకల్లో పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి, అమరులకు నివాళులర్పించారు. ఆనాడు సోనియాగాంధీ సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే... నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పునఃనిర్మాణం జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, సిఐలు మహేందర్ రెడ్డి, మధు, ఎస్ఐలు, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి టీఎస్ చైర్మన్ పాండురంగ రెడ్డి స్థానిక కౌన్సిలర్లు నీళ్ల భాను గౌడ్, రాందాస్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజశేఖర్ రావు, మంకాల దాసు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల పురిటిగడ్డ.. త్యాగాల తెలంగాణ

**చేవెళ్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు**

**చేవెళ్ల జూన్ 02 (ప్రజా జ్యోతి):**

నిరాహార దీక్షలు.. రాస్తారోకోలు.. రైల్‌రోకోలు.. లాఠీ దెబ్బలు.. అమరవీరుల ఆత్మార్పణలు.. ఇలా పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటానికి ప్రతిఫలంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని స్మరించుకుంటూ చేవెళ్లలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాయి. అమరుల త్యాగాలే తెలంగాణకు పునాదులని, వారి ఆశయాల సాధనకే బీఆర్ఎస్ కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చేవెళ్ల మండల, మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెదోళ్ల ప్రభాకర్, మాజీ ఇన్‌చార్జ్ దేశమల్ల ఆంజనేయులు జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం సాగిన 14 ఏళ్ల ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, రైల్‌రోకోలు, బంద్‌లు, లాఠీచార్జీలు, అరెస్టులు, సాగరహారాలు, మిలియన్ మార్చ్‌లు వంటి అనేక పోరాట రూపాలతో తెలంగాణ సమాజం ఒక్కటై రాష్ట్రాన్ని సాధించుకుందని గుర్తు చేశారు. “కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో” అనే నినాదంతో సాగిన ఆమరణ దీక్ష ఉద్యమానికి దిశానిర్దేశం చేయగా, అమరవీరుల త్యాగాలు ఉద్యమ జ్వాలను మరింత రగిలించి రాష్ట్ర సాధనకు బాటలు వేశాయని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఎన్నటికీ మరువబోమని, వారి ఆశయాల సాధనకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు, ప్రతి ఉద్యమకారుడికి ఉద్యమ వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మల్గారి విజయ్ భాస్కర్ రెడ్డి, ఉద్యమకారులు శేరి రాజు, కౌన్సిలర్లు సువర్ణ చందు, శ్రీనివాస్ రెడ్డి, మంగమ్మ మల్లేష్, తలారి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రామాగౌడ్, జావేద్, పాండు, శేరి శివారెడ్డి, మాణిక్య రెడ్డి, దండు సత్యం, బ్యాగరి నర్సింలు, దేవుని పురుషోత్తం, అత్తిలి భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రవికుమార్, చాకలి కృష్ణ, టి.రాజు, కృష్ణ, పృథ్వీరాజ్, మహేందర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




## గవర్నర్‌ను కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

**.రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వక భేటీ**

**బోయిన్ పల్లి, జూన్ 2(ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు సాదా కేశవరెడ్డి, బీజేపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సంధ్య తదితరులు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, రాష్ట్ర ప్రగతిపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**చేవెళ్ల, జూన్ 2 (ప్రజా జ్యోతి):**




తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. అమరవీరుల ఆత్మార్పణల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల జాగాలు ఇవ్వాలి

**టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ మంత్రి శ్రీధర్ బాబుకు, కలెక్టర్‌కు వినతి**
**జర్నలిస్టుల ఇండ్ల జాగాల విషయంలో పాలసీ తయారు చేస్తున్నాం**
**రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రాధాన్యత ఉంటుంది**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి)**




హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచన మంచి పరిణామని, అదే క్రమంలో ఈ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలు కూడా సేకరించి ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష? కార్యదర్శులు గణేష్, సైదులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు , రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి పలు అంశాలు వివరించారు. స్పంధించిన మంత్రి శ్రీధర్ బాబు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం పాలసీ తయారు చేస్తోంది. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇండ్ల జాగాలు ఇస్తే.. అందులో మొదట రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ఇచ్చిన తరువాత స్టేట్ వారికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాస్ చారి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. వెంకటేశ్, శ్రీనివాస్ , నర్సింహ్మా, రాజశేఖర్, సత్యనారాయణ,సుదర్శన్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు అంజి , యాదయ్య, కాంత్రి, శ్రీశైలం, జిల్లా ప్రచార కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ శివ కుమార్ గౌడ్ , జిల్లా కమిటీ సభ్యులు శ్రీశైలం, అంజి, నియోజకవర్గాల అధ్యక్ష?, కార్యదర్శులు పి. జగన్, రాఘవేందర్ గౌడ్, నరేష్ , రాజు, జైచందర్, శంకర్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని

**కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కారించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి నినాదాలు చేస్తూ తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే శ్రీగణేష్**

**బోయిన్‌పల్లి, జూన్ 2. (ప్రజా జ్యోతి):**




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం నియోజకవర్గ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ప్రభుత్వాలపై ఆధారపడే స్థితి నుంచి ప్రభుత్వాలకే పన్నులు చెల్లించే స్థాయికి ఎదగాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా నాసిరకం చీరలు పంపిణీ చేయకుండా, నాణ్యమైన చీరలను అందజేసి మహిళలను గౌరవించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియా గాంధీకి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు భాగ్యశ్రీ, మంజు, ఉషారాణి, ఓబీలు, ఆర్పీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జీతాలపై ప్రభుత్వం దారిదోపిడీ

**-బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్**

**హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :**



ఉద్యోగుల హెల్త్ కేర్ ట్రస్ట్(ఈహెచ్ టీసీ) పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాల్లో కోతలు విధించి దారిదోపిడీ చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్ ఆరోపించారు. మంగళవారం నాడిక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ సరైన విధివిధానాలు, జీఓలు, ఎంపానెల్డ్ ఆసుపత్రుల జాబితా లేకుండానే పథకాన్ని అమలు చేయడం ఉద్యోగులను మోసం చేయడమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ‘ఆయుష్మాన్ భారత్’ ద్వారా ఉచిత వైద్యం అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై అదనపు భారం మోపుతోందని అన్నారు. హెల్త్ కేర్ ట్రస్ట్‌కు సంబంధించిన ప్రీమియం పరిమితి, కుటుంబ సభ్యుల అర్హత వంటి అంశాలపై స్పష్టత లేదని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల్లో పెరుగుతున్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభా గౌడ్ డిమాండ్ చేశారు.

# అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ. మంత్రి శ్రీధర్ బాబు





**ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**
**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**అన్ని వర్గాల ప్రజల సంక్షేమం రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యం**
**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు**

ఇబ్రహీంపట్నం జూన్ 2 ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, జిల్లా యంత్రాంగం తరఫున ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని అన్నారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు.

**అమరవీరుల కుటుంబాలకు సన్మానం....**

తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి ఆప్యాయంగా పలకరించి సన్మానించారు. ఉద్యమ అమరవీరుల వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు.

**స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం...**

జిల్లాలోని 672 స్వయం సహాయక సంఘాలకు రూ.57 కోట్ల 38 లక్షల విలువైన చెక్కును మంత్రి అందజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అభివృద్ధి పథకం (గ్రావీఖీవీజు) కింద యాచారం మండలంలోని రెండు యూనిట్లకు రూ.4.27 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి సభికులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మంత్రి మెమెంటోలు అందజేసి అభినందించారు.

**అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు...**

అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, శంషాబాద్ డీసీపీ,అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, డీఆర్‌ఓ శారద తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ శాఖల స్టాల్స్ సందర్శన....**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి సందర్శించి, శాఖల పనితీరు మరియు ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, డీఆర్‌ఓ శారద, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి





**కేసుల పురోగతిపై సమీక్ష**

కొత్తూర్ జూన్ 02 (ప్రజా జ్యోతి)

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి, ఐపీఎస్ మంగళవారం కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల దర్యాప్తు, నిరోధక చర్యలు,ప్రజా ఫిర్యాదుల పరిష్కారం,పెండింగ్ కేసులు, వినతిపత్రాల పరిష్కారం,నేర గణాంకాలు,శాఖాపరమైన కార్యక్రమాల అమలుపై ఆయన సమీక్షించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది వృత్తిపరమైన నైపుణ్యం,పారదర్శకత,జవాబుదారీతనం, ప్రజలకు చేరువైన పోలీసింగ్ అందించాలని ఫ్యూచర్ సిటీ కమిషనర్ సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను మెరుగుపరచాలని సూచించారు.గ్రామలలో పోలీసు అధికారులు (వీపీఓలు) గ్రామాల్లో నిఘాను పెంచి అనుమానాస్పద కదలికలు,సంఘటనలపై వెంటనే సమాచారం అందించాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రజలతో సమన్వయం పెంచి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.రౌడీ షీటర్లు,అలవాటు నేరస్తులు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని,మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ కార్యకలాపాలు,సైబర్ నేరాలు, జూదం తదితర నేరాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మహిళల భద్రత,బాలల సంరక్షణ,వృద్ధుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేరాల గుర్తింపు,దర్యాప్తులో ఆధునిక సాంకేతికత,డిజిటల్ సాధనాలను వినియోగించాలని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ,వృత్తి నైపుణ్యం, నైతిక విలువలను పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణ, సామరస్య వాతావరణం,ప్రజా భద్రత కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డా.తరుణ్ జోషి, ప్రజల భద్రత, పోలీసులపై విశ్వాసం పెంపొందించడంలో అధికారులు, సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ శ్రీమతి శిరీష రాఘవేంద్ర,షాద్‌నగర్ డివిజన్ ఏసీపీ శ్రీ లక్ష్మీనారాయణ ,కొత్తూరు సీఐ నర్సయ్య,ఎస్సైలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జి. రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా ఘనంగా జరుపుకున్న సంస్థ**

బాచుపల్లి, హైదరాబాద్, జూన్ 2, 2026:




విద్యా రంగంలో రెండు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్.జి. రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తన 20వ ఆవిర్భావ దినోత్సవాన్ని బాచుపల్లిలోని సూర్యా గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించింది. గత 20 సంవత్సరాలుగా గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన వెయ్యికి పైగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడంలో ట్రస్ట్ కీలక పాత్ర పోషించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఎస్. నరసింహారావు (విరమణ పొందిన ఐఏఎస్ అధికారి), ప్రొఫెసర్ రామయ్య , శ్రీ గండ్ర మోహనరావు (హైకోర్టు న్యాయవాది) తదితర ప్రముఖులు హాజరయ్యారు. విద్యా మరియు సామాజిక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలను వారు అభినందించారు.ఈ వేడుకలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూడా నిర్వహించబడటంతో కార్యక్రమానికి మరింత ప్రత్యేకత చేకూరింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతి మరియు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ద్వంద్వ వేడుకలు అభివృద్ధి, సాధికారత మరియు సామాజిక పురోగతి అనే విలువలను ప్రతిబింబించాయి.విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా, పాఠశాల పూర్వ విద్యార్థులు (అలుమ్నీ) కూడా హాజరై తమ అనుభవాలను పంచుకుని, తమ విజయాలకు పునాది వేసిన విద్యాసంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు ట్రస్ట్ యొక్క 20 సంవత్సరాల ప్రస్థానాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యా మరియు సామాజిక అభివృద్ధికి సంస్థ మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ భావితరాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తామనే సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**మున్సిపాలిటీలో జెండా ఎగరవేసిన బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు రణధీర్ గౌడ్**

కొత్తూర్ జూన్ 02 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మగౌరవం దశాబ్దాల మరియు సకలజనుల పోరాట ఫలితంగా సాధించిన ఈ స్వరాష్ట్రం, వీరుల త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. ప్రతి తెలంగాణ బిడ్డ హృదయంలో నిలిచిన ఈ రోజు,మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గర్వదినం అభివృద్ధి, ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం ఇంకా ఎత్తులకు ఎదగాలని ఆకాంక్షిస్తూ...తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ మాణిక్యం,మంగలి రమేష్,బిజెపి పార్టీ మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగరాజు చారి,యువ మోర్చా అధ్యక్షులు మైలారం శ్రీశైలం, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్,అరవింద్ మీర్జా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేఎల్ యూనివర్సిటీకి జాతీయ పురస్కారాలు

హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :




లకొనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్(కేఎల్ఈఎఫ్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీకి బెంగళూరులో జరిగిన ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ అండ్ కాన్ఫరెన్స్-2026లో రెండు జాతీయ పురస్కారాలు లభించాయని యూనివర్సిటీ చాన్స్‌లర్ కొనేరు సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ తరఫున స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్(ఎస్ఏసీ) డైరెక్టర్ పి.సాయి విజయ్ అవార్డులను స్వీకరించారని తెలిపారు. కేఎల్ఈఎఫ్‌కు 'ట్రస్టెడ్ అండ్ విజనరీ యూనివర్సిటీ ఆఫ్ ది ఇయర్-2026(సౌత్ ఇండియా)'తో పాటు 'ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ అడాప్టబిలిటీ అండ్ ఇంప్లిమెంటేషన్' అవార్డులు దక్కాయని తెలిపారు. నాణ్యమైన విద్య, ఆధునిక బోధనా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ఎస్ఏసీ, స్మార్ట్ విలేజ్ రివల్యూషన్ ప్రాజెక్టు, సోషల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్, సోషల్ ఇమర్సివ్ లెర్నింగ్(ఎస్ఐఎల్) కార్యక్రమాల ప్రభావాన్ని గుర్తిస్తూ బిగిన్‌అప్ వెంచర్స్ ఇండియా ఈ అవార్డులను ప్రదానం చేసిందని తెలిపారు.

## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు.

**జాతీయ జెండాను, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి )



మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ జెండాను మరియు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ 14 ఏళ్ల ఉద్యమం, పదేళ్ల ప్రగతి పాలనతో తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సార్ అని తెలిపారు. ఈ నేల ఆత్మగౌరవం, అస్తిత్వ రక్షణ కోసం తెలంగాణ సైనికులుగా నిరంతరం పోరాడుదామని, తెలంగాణ వ్యతిరేక కుట్రలను చేదిద్దామని, మన తెలంగాణను కాపాడుకుందామని సభ్యులు అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళా నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :



12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హిమాయత్‌నగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ చీఫ్ పాటర్న్ మణికొండ వేదకుమార్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్ర పట్ల గర్వంగా ఉండాలని, తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర గొప్ప వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యత, రాష్ట్రం సాధించిన ప్రగతి, వివిధ రంగాల్లో నమోదైన అభివృద్ధిపై విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు ఆలపించిన తెలంగాణ జానపద, దేశభక్తి గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి

**కేసుల పురోగతిపై సమీక్ష**

కొత్తూర్ జూన్ 02 (ప్రజా జ్యోతి)



ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి, ఐపీఎస్ మంగళవారం కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల దర్యాప్తు, నిరోధక చర్యలు,ప్రజా ఫిర్యాదుల పరిష్కారం,పెండింగ్ కేసులు, వినతిపత్రాల పరిష్కారం,నేర గణాంకాలు, శాఖాపరమైన కార్యక్రమాల అమలుపై ఆయన సమీక్షించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది వృత్తిపరమైన నైపుణ్యం,పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు చేరువైన పోలీసింగ్ అందించాలని ఫ్యూచర్ సిటీ కమిషనర్ సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను మెరుగుపరచాలని సూచించారు. గ్రామలలో పోలీసు అధికారులు (వీపీఓలు) గ్రామాల్లో నిఘాను పెంచి అనుమానాస్పద కదలికలు,సంఘటనలపై వెంటనే సమాచారం అందించాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రజలతో సమన్వయం పెంచి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.రౌడీ షీటర్లు,అలవాటు నేరస్తులు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని,మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ కార్యకలాపాలు,సైబర్ నేరాలు, జూదం తదితర నేరాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మహిళల భద్రత,బాలల సంరక్షణ,వృద్ధుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేరాల గుర్తింపు,దర్యాప్తులో ఆధునిక సాంకేతికత,డిజిటల్ సాధనాలను వినియోగించాలని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ,వృత్తి నైపుణ్యం, నైతిక విలువలను పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణ, సామరస్య వాతావరణం,ప్రజా భద్రత కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డా.తరుణ్ జోషి, ప్రజల భద్రత, పోలీసులపై విశ్వాసం పెంపొందించడంలో అధికారులు, సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ శ్రీమతి శిరీష రాఘవేంద్ర,షాద్‌నగర్ డివిజన్ ఏసీపీ శ్రీ లక్ష్మీనారాయణ,కొత్తూరు సీఐ నర్సయ్య,ఎస్సైలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన సర్పంచ్ రామస్వామి**

**చేవెళ్ల జూన్ 02 (ప్రజా జ్యోతి):**

ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ఆత్మార్పణల ఫలితంగా సాకారమైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు.






ప్రజాపాలనలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావలి వెంకటేష్ బాబు, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నా

## పోరాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం

**బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు**

**శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :**



పోరాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు అన్నారు.
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో శంషాబాద్ లోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో పూర్తిగా అంధకారంలోకి వెళ్లిందన్నారు.రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో పెట్టి మళ్లీ ఆ ఆంధ్ర వలస పాలనకు నాంది పలుకుతుందని కొనియాడారు. తెలంగాణ ప్రజల పట్ల అవివక్షత చూపుతూ ఆంధ్ర పెత్తందారులకి తెలంగాణ రాష్ట్రాన్ని దార దత్తం చేస్తున్నారని వాపోయారు. ఇది అలాగే కొనసాగితే మరో ఐదేళ్లలో తెలంగాణ తిరిగి కోలుకోవడానికి మరో రెండు దశాబ్దాలు పడుతుందని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ఎంతో సుభిక్షంగా సూసంపన్నంగా ఉండేదని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిద్యాల శ్రీనివాస్, చెక్కల ఎల్లయ్య, బుర్కుంట సతీష్, కొనమల్ల శ్రీనివాస్,సయ్యద్ గౌస్ పాషా, రాజేందర్, బుచ్చి రెడ్డి,జయసింహ,హన్మంతు ముదిరాజ్, రాజశేఖర్ గౌడ్, దీప మల్లేష్, పరమేశ్వరి, చెక్కల చంద్రశేఖర్,అంకం రాజు, కుమార్, దిద్యాల కుమార్, కొమ్ము గోపాల్, మహేష్, శశికాంత్ చెన్నకేశవులు,పరంధానులు, వెంకట్ రెడ్డి, గుంటి చరణ్, మురళి, మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడగల శక్తి బీఆర్ఎస్‌కే: ముద్దం నర్సింహ యాదవ్

**.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ**

**. జాతీయ జెండా, పార్టీ జెండా ఆవిష్కరణ**

**బోయిన్ పల్లి, జూన్ 2.(ప్రజా జ్యోతి):**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ జాతీయ జెండా మరియు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోట్లాది ప్రజల ఆకాంక్షలు, అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణను సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం రైతులు, విద్యార్థులు, మహిళలు, పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవాన్ని కాపాడగల శక్తి బీఆర్ఎస్‌కే ఉందని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ, వారి ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని ముద్దం నర్సింహ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఉప్పల్ డివిజన్ బీజేపీ కార్యాలయం లో ఘనంగా పతాక ఆవిష్కరణ**

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ బీజేపీ కార్యాలయం వద్ద ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మార్నేని ఫణీంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్నెని ఫణీంద్ర మాట్లాడుతూ, తాను మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుడిగా భాగస్వామ్యం వహించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్ర సాధన అనేది నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన దీర్ఘకాల పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. అనేక మంది అమరవీరుల త్యాగాలు, అసెంబ్లీ ముట్టడి, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్దానికి పైగా గడిచినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గానీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో పూర్తి స్థాయిలో న్యాయం చేయలేక పోయాయని విమర్శించారుతెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు నెరవేరాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి అవకాశం కల్పిస్తారని, బీజేపీ ద్వారానే తెలంగాణ ప్రజల కలలు సాకారమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్, నామ శ్రవణ్, సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి, ఉప్పోజు బలవంత్ చారి, సోలేటి బ్రహ్మచారి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు అంజి రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ, యువ మోర్చా అధ్యక్షులు ఆడెపు రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జయరాం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరేందర్ వెంకట్ ముదిరాజ్, షరియర్, శివకుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**చేవెళ్ల, జూన్ 2 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కాంచనలత తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న చారిత్రక పోరాటాన్ని స్మరించుకుంటూ, ఉద్యమ అమరవీరుల త్యాగాలను గుర్తుచేశారు. విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధిని వివరించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటి గొప్పతనాన్ని భావితరాలకు చాటాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎం.ఎ. మాలిక్, డా. ఎన్. విజయలక్ష్మి, జి. మహేందర్ గౌడ్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపు యార్డ్ ఏర్పాట్లు ఉపేక్షించబోము

**పాలమూరు ఎంపీ డీకే అరుణ**

**సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం అందజేసిన**

**జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, నాయకులు బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఎల్లారం శేఖర్ రెడ్డి**

**కొత్తూర్ జూన్ 02 (ప్రజా జ్యోతి)**







సిద్దాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల తలెత్తే సమస్యలను వివరిస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సభ్యులు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జేఏసీ సభ్యులు సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పర్యావరణ, ఆరోగ్య, వ్యవసాయ రంగాలపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడే అవకాశం ఉందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్పందించిన ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితిని తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోనని అన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించి, ఈ విషయంపై అధికారికంగా లేఖ రాస్తానని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, సిద్దాపూర్ గ్రామ ప్రజల ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అంబాటి ప్రభాకర్, ట్రెజరర్ ఎల్లారం శేఖర్ రెడ్డి, కన్వీనర్ గన్నోజు శ్రీధర్ చారి,సర్పంచ్ బాసు నాయక్, జనరల్ సెక్రటరీ టి.ఆర్. కృష్ణ చారి, రాష్ట్ర జంగయ్య, ఎన్. ప్రతాప్ రెడ్డి, లింగారం సురేష్ గౌడ్, ఎల్లారం మహేందర్ రెడ్డి, అత్తాపురం మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఏశమని వెంకటేష్, కొండల చారి, సురేష్, అంబాటి నందు, గుంటి శివ, వడ్డే నందు, రెడ్యా నాయక్, కుమార్, యాదగిరి, గణేష్, మైపాల్, పాషా, నరసింహ, మోహన్,కిరణ్,బీజేపీ నాయకులు, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బాకారం గ్రామం సందడి

**అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న బీఆర్ఎస్ నాయకులు**

**రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: కొంతం నాగేశ్వర్ రెడ్డి**

**మొయినాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి)**



మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాకారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, 1వ వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులను స్మరించుకున్నారు. రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొంతం నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకున్నాయని, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ సాధించిన విజయాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచుకుని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మాన్‌సూన్ రెగట్టా సెయిలింగ్ ఛాంపియన్‌షిప్

**హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :**



హుస్సేన్ సాగర్‌లో తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన 17వ మాన్‌సూన్ రెగట్టా జాతీయ ర్యాంకింగ్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్ తొలి రోజున మల్కాజ్‌గిరికి చెందిన 13 ఏళ్ల నిల్కొండ మణి సంచలన విజయం సాధించాడు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా షెడ్యూల్‌లోని మూడు రేసుల్లో ఒకే రేసు నిర్వహించగా, మణి తన సమీప ప్రత్యర్థిపై దాదాపు రెండు నిమిషాల ఆధిక్యంతో మొదటి స్థానంలో నిలిచాడు. బాలుర అండర్-15 విభాగంలో నిల్కొండ మణి(1పాయింట్) అగ్రస్థానంలో ఉండగా, వుట్ల నరసింహ(2 పాయింట్లు), కొండ సమన్యు(3 పాయింట్లు) తరువాతి స్థానాల్లో నిలిచారు. బాలికల అండర్-15 విభాగంలో సికింద్రాబాద్ క్లబ్‌కు చెందిన సృష్టి సింగ్ అద్భుత ప్రదర్శనతో ఓవరాల్‌గా మూడో స్థానం, బాలికల విభాగంలో తొలి స్థానం సాధించింది. ఆమె 4 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, సాక్షి కుమారి(8 పాయింట్లు), శృంగారి రాయ్(10 పాయింట్లు) తరువాతి స్థానాల్లో నిలిచారు. ప్రతికూల వాతావరణం కారణంగా అండర్-18 రేసులు వాయిదా పడ్డాయి.

## ఈటల రాజేందర్ ను కించపరిచే విధంగా వెలిసిన బ్యానర్ పై చర్యలు తీసుకోవాలి

**ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిద్ర**

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**



ఈటెల రాజేంద్ర ను కించపరిచే విధంగా ఏర్పాటు చేసిన బ్యానర్ల ను తెలంగాణ బిజెపినాయకులు కార్యకర్తలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాం, ఇది ఒక నాయకుడి పై వ్యక్తిగత దాడి మాత్రమే కాదు తెలంగాణ బిజెపి ఎదుగుదలను చూసి భయపడుతున్న ప్రత్యర్థి రాజకీయ శక్తులు అసురక్షిత భావానికి నిదర్శనం, మంగళవారం ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మర్నేని ఫణింద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ ఏసిపి వెంకట్ రెడ్డి ని కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కించపరిచే విధంగా బ్యానర్లను ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చిలకనగర్ కంటెస్టూడి కార్పెంటర్ గోనె శ్రీకాంత్ ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ నామ శ్రవణ్ ఉపాధ్యక్షులు అంజి రెడ్డి సీనియర్ నాయకులు ఫకీర్ నర్సిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జయరాం యువ మోర్చా అధ్యక్షుడు ఆడెపు రమేష్ రాచకొండ శివ పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**



ఉప్పల్ మినీ శిల్పారామం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా మంగళవారం చైతన్య కుసుమ ప్రియ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, కల్యాణరామ, స్వరజతి, ఇండెందువచ్చితివిరా, రంజనిమాల, సూర్యాష్టకం, ఆంజనేయ కీర్తనం , తిల్లాన అంశాలను కళాకారులూ తనూజ, శ్రీలత, నమ్రత, లాశ్రీత సాయి, అనన్య, హర్షిని, నీతిక, కావ్య, తరిని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ భరతనాట్య గురువులు శ గీత గణేశన్ ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఓ చారిత్రాత్మక ఘట్టం

**రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి):**



బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బిజే ఎల్ పి నేత మహేశ్వర్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేషర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పార్టీ నాయకులతో కలిసి భరతమాత చిత్రపటానికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకొని బిజెపి పెద్దలతో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

## చేవెళ్ల పిఎసిఎస్ లో ఆవిర్భావ వేడుకలు




**చేవెళ్ల, జూన్ 2 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల సహకార సంఘం (పిఎసిఎస్) కార్యాలయంలో సోసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులు, ఉద్యమకారులను స్మరించుకుని నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఫలితాలను ప్రజలకు చేరవేసే దిశగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన కట్టా వెంకటేష్ గౌడ్

**శేరిలింగంపల్లి,జూన్ 02 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మన శేర్లింగంపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల మధ్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకను జరుపుకోవడం జరిగింది .ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు పలుకుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనమైన నివాళులర్పించడం జరిగినది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలుగుదేశం పార్టీ పాత్ర గురించి కట్టా.వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర అవతరణకు గాను తెలుగు ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రెండు ప్రాంతాల్లోనూ సమతూకం పాటించే విధానాన్ని అవలంబించింది.2008లో ప్రణబ్ ముఖర్జీ కమిటీకి ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా మన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు లేఖ ఇవ్వడం జరిగింది.పార్లమెంటులో రాష్ట్ర విభజన బిల్లును ప్రవేశపెట్టినప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ భేషరతుగా మద్దతు తెలపడం జరిగినది.ఆనాడు ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఐన మన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభజనకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చింది కనుకనే 2009 ఎన్నికలలో టిడిపి, టిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని మహాకూటమిగా ఏర్పడి ఎన్నికలలో పోటీచేసి తెలంగాణ వాదానికి మద్దతు తెలిపింది అన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు మరిచిపోకూడదు.2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో పార్లమెంటులో, ఉమ్మడి శాసనసభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, తెలుగుదేశం పార్టీలోని తెలంగాణ ప్రాంత ప్రజాప్రతినిధులు బిల్లుకు అనుకూలంగా వ్యవహరించారు అన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు మరవకూడదు.చట్టసభలలో తెలుగుదేశం పార్టీ సానుకూలంగా మద్దతు తెలిపిన ఫలితంగా జూన్ 2 ,2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర బిల్లు పార్లమెంట్ ఉభయ సభలలో విజయవంతంగా ఆమోదం పొందింది. కనుకనే ప్రతి సంవత్సరం జూన్ 2వ తేదీని మనందరం సగర్వంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగగా జరుపుకుంటున్నాముఈ పరిస్థితుల మధ్య తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర పాలనా బాధ్యతలను చేపడితే బాగుంటుంది అనే ఆలోచనతో తెలంగాణ లోని మెజారిటీ ప్రజలు ఎదురుచూస్తున్నారు అనేది వాస్తవం.ఎందుకంటే ఈమధ్య కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీలు వరుస పెట్టి ఎన్టీఆర్ జపం చేయడం,ఎన్టీఆర్ విగ్రహాలకు పూలదండలు వేయటం,ఎన్టీఆర్ విగ్రహాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టించడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారు అంటే ప్రజల చూపు, ప్రజల నాడి ఏ విధంగా ఉంది అన్న విషయాన్ని ఆయా పార్టీల నాయకులు గమనించారు కనుకనే ఎన్టీఆర్ జపం చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితులలో మన తెలుగుదేశం పార్టీ ప్రత్యక్షంగా పోటీలో నిలవడమా లేదంటే కేంద్రంలో మాదిరి బిజెపి, జనసేన లతో కలిసి రాబోయే ఎన్నికలలో కూటమిగా బరిలోకి దిగి సత్తా చాటుకుని,అవినీతి లేని సుపరిపాలన ప్రజలకు అందించడానికి మా తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది అని తెలంగాణ ప్రజానీకానికి భరోసా ఇవ్వడమా అనేది మన పార్టీ అధినాయకత్వం తేల్చాల్సిన అవసరం ఉందని నేను




భావిస్తున్నాను.ఏదేమైనాప్పటికీ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలుగుదేశం పార్టీ యొక్క పాత్రను తెలంగాణ ప్రజలు గమనించారు గుర్తించారు.మిగతా పార్టీల పరిపాలనతో తెలుగుదేశం పార్టీ గత పాలనను బేరీజు వేసుకున్నారు కాబట్టి రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీని తెలంగాణ ప్రజలు ఆదరిస్తారు, ఆశీర్వదిస్తారు అని నేను భావిస్తున్నాను. ఇకమీదట తెలుగుదేశం పార్టీని గానీ మా పార్టీ అధినాయకత్వాన్ని గాని ఎవరైనా విమర్శించినట్లయితే మేము తెలంగాణ బిడ్డలమే మాకు పౌరుషం ఉంది కాబట్టి మీ మీ భరతం పడతాం ఖబడ్దార్.తెలంగాణలో త్వరలో రాబోయే ఎన్నికలలోమన పార్టీ అధినాయకత్వం వెల్లడించే సానుకూల నిర్ణయం గురించి వేచి చూద్దాం మిత్రులారా!ఈ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో కట్ట వెంకటేష్ గౌడ్, అట్లూరి చిట్టిబాబు కిషోర్ యాదవ్ పోలిన సుబ్బారావు సిహెచ్ రాంబాబు సోమ మధుమోహన్ శ్రీనివాస్ రెడ్డి సతీష్ నాయుడు వి రాంబాబు సాంబశివరావు రాజు రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఒక చరిత్రాత్మక ఘటం

**పెంజర్లలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**కొత్తూర్ జూన్ 02 (ప్రజా జ్యోతి)**



పెంజర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి పంచాయితీ కార్యదర్శి,గౌస్ ప్రధానోపాధ్యాయులు,రఘుపతి రెడ్డి,వార్డు సభ్యులు,కె.వేదాంత చారి,అర్బాస్,డి.శారద,ఏ. మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## చిలుక నగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**





బిఆర్ఎస్ పార్టీ చిలకనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిల్కానగర్ చౌరస్తాలో జాతీయ జెండా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్,, కొంపల్లి రాజు, గడ్డం పాపి రెడ్డి, శనిగరం తిరుమలేష్, పొట్టోలో రాజు, పాలమాకుల సురేష్, నాని, మేస్త్రీ మల్లేష్, సువర్ణ, రేణుక, ఆంజనేయులు, వెంకటేష్, మహమూద్, రాజేష్, రఫిక్, ఆలీ, స్వామి, దశరథ్ నాగరాజ్, రాజు, మంచు తదితరులు పాల్గొన్నారు...

## అల్వాల్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"

**మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో తోట లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పతాకావిష్కరణ -- అమరవీరులకు ఘన నివాళి**

**అల్వాల్, జూన్ 2 (ప్రజా జ్యోతి)**





13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్వాల్ కూడలిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు, మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన వీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ చొరవ, రాజకీయ సంకల్పం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఎల్ యాదగిరి, నిమ్మ అశోక్ రెడ్డి, కేబుల్ శేఖర్, బబితా సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, సర్వేష్ యాదవ్, సూర్యకిరణ్, రాజసింహారెడ్డి, కృష్ణగౌడ్, శకుంతలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తూ, అమరవీరుల త్యాగాలకు నివాళిగా నిలిచాయి. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## అల్వాల్ సర్కిల్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**13వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా వందనం నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు**

**అల్వాల్, జూన్ 2 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమం ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని ఆయన అన్నారు.అల్వాల్ సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఈ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జాతీయ పతాకానికి వందనం చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తూ, రాష్ట్ర ప్రగతి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షలతో ముగిసింది.

## ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాలు

**యాచారం, జూన్ 02 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గాండ్లగూడ, మొగుళ్ళవంపులో లబ్ధిదారులు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను సర్పంచ్ మస్కు అనిత శరణం, ఎంపీడీవో రాధా రాణి మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసి నూతన గృహప్రవేశాలు చేసేలా చూడాలని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగా కృష్ణ, వార్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన సామాజిక సేవకురాలు శిల్ప

**అల్వాల్, జూన్ 2: (ప్రజాజ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రముఖ సామాజిక సేవకురాలు శిల్ప, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, . సమాజ సేవను లక్ష్యంగా చేసుకుని ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న శిల్ప, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, యువత అభివృద్ధి వంటి అనేక రంగాల్లో విశేష కృషి చేశారు. ఆమె చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రజల్లో మంచి గుర్తింపును సంపాదించాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసే వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. శిల్ప వంటి సేవా దృక్పథం కలిగిన నాయకురాలు బీఆర్ఎస్ కుటుంబంలో చేరడం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆమె సేవలు పార్టీకి ఉపయోగపడతాయని తెలిపారు.
అనంతరం శిల్ప మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున బీఆర్ఎస్ పార్టీలో చేరడం తనకు ఎంతో గర్వకారణమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు తనను ఆకర్షించాయని, ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున జరిగిన ఈ చేరిక కార్యక్రమం స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. శిల్ప చేరికతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

## నాగర్ కుంట గ్రామపంచాయితీ కార్యాలయంలో ఘనంగా త్రివర్ణ పతాక జెండా ఆవిష్కరణ

**షాబాద్ జూన్ 2( ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షాబాద్ మండల కేంద్రం లోని నాగర్ కుంటా గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య, ఉపసర్పంచ్ బుగ్గరాములు ఆధ్వర్యంలో ఘనంగా త్రివర్ణ పతాక జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మల్లయ్య మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన అనేది నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన దీర్ఘకాల పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. అనేక మంది అమరవీరుల త్యాగాలు, ఎందరో ప్రాణ త్యాగాల వల్లనే తెలంగాణ రాష్టం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు..



## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం

**సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి**

**గున్గల్ లో స్వచ్ఛగాన్ సురక్షిత జలవాయు కార్యక్రమం**

**యాచారం, జూన్ 02 (ప్రజాజ్యోతి):**




గున్గల్ గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ గాన్ సురక్షిత జలవాయు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో డంపింగ్ యార్డును సందర్శించి పరిశుభ్రతను పర్యవేక్షించారు. డంపింగ్ యార్డ్ తో పాటు గ్రామంలో పలు స్థలాల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు, సమతుల్యతకు ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాటిన మొక్కల్ని సంరక్షించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మచ్చ అనిల్ కుమార్, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ శోభారాణి, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మచ్చ లక్ష్మణ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**

**ఉప్పల్, జూన్ 2, ప్రజా జ్యోతి :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చిల్కానగర్, బీరప్ప గడ్డ డివిజన్లో జాతీయ జెండాను బిఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మిఠాయిలు పంచుకొని బాణాసంచారా కలిసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు


## ఓల్డ్ బోయిన్‌పల్లి మల్లికార్జున కాలనీలో చెత్త కుప్పలు

**. ప్రజల ఆరోగ్యానికి ముప్పు**

**రమ్య హాస్పిటల్ ఎదురుగా దుర్వాసన వెదజల్లుతున్న చెత్త నిల్వలు**

**. పారిశుధ్య నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యమా? అని స్థానికుల ఆవేదన**

**బోయిన్ పల్లి, జూన్ 2.(ప్రజా జ్యోతి):**




ఓల్డ్ బోయిన్‌పల్లిలోని లాస్ట్ బస్ స్టాప్ సమీపంలో, రమ్య హాస్పిటల్ ఎదురుగా ఉన్న మల్లికార్జున కాలనీలో భారీగా చెత్త పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలనీలోని ఖాళీ స్థలంలో, రహదారి పక్కనే పెద్ద ఎత్తున చెత్తను పారవేయడం వల్ల దుర్వాసన వ్యాపిస్తూ పరిసర ప్రాంతాల ప్రజలకు అసౌకర్యం కలుగుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహ చెత్త, పూల మాలలు, నిర్మాణ వ్యర్థాలు తదితరాలు పేరుకుపోవడంతో ఆ ప్రాంతం చెత్త డంపింగ్ యార్డును తలపిస్తోంది. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ చెత్త కుప్పలు దోమలు, ఈగలు, విషపురుగులకు నిలయంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రమ్య హాస్పిటల్ వంటి వైద్య సంస్థ సమీపంలోనే చెత్త పేరుకుపోవడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సంబంధిత పారిశుధ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com